

# సీఎం కప్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



**విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు**

టెక్కలి: ఈనెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు తిరుపతిలో జరిగిన ఏపీ సీఎం కప్ హ్యాండ్ బాల్ పోటీల్లో టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో విద్యార్థినులను అభినందించారు. కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న వర్జాన శ్రావణి, గాడ గౌతమి తదితర విద్యార్థులు జిల్లా తరపున పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో కళాశాల పీడీ బి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్ కుమార్, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ల్యూక్ పాల్, అధ్యాపకులు ఎం.బాలకృష్ణ తదితరులు విద్యార్థులను అభినందించారు.